# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 11 ఫిబ్రవరి, 2026 | పేజీలు : 06




**చిరుత పులి సంచారం** 2



# సమన్వయంతో మహా శివరాత్రి మహోత్సవాలు

**ఈ నెల 15 నుండి 17 వరకు జాతర నిర్వహణ**

**భక్తుల నుండి ఫిర్యాదు రాకుండా ఏర్పాట్లు చేయాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ప్రజాపక్షం/ములుగు :** అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మహా శివరాత్రి మహోత్సవాలు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో మహా శివరాత్రి జాతర సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్.మహేందర్ జి, ఆర్‌డిఓ వెంకటేష్, రామప్ప శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయ ఈవోలతో కలిసి ఆయా శాఖల అధికారులతో జాతర సమన్వయ సమావేశం నిర్వహించారు. మహా శివరాత్రి జాతర సందర్భంగా పారిశుధ్యం, పార్కింగ్, రోడ్డు నిర్వహణ, దేవాలయం వద్ద వసతి సౌకర్యం, త్రాగునీటి సరఫరా, హెల్త్ క్యాంప్‌ల ఏర్పాటు, ఫైర్ ఇంజన్ సౌకర్యం, హెల్ప్ సెంటర్ ఏర్పాటు సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాలపై సంబంధిత శాఖ అధికారులు సిద్ధం చేసుకున్న ప్రణాళికను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15 నుండి 17వ తేదీ వరకు మహా శివరాత్రి మహోత్సవ వేడుకలను వైభవోపేతంగా నిర్వహించాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయేయ విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. జాతరకు వచ్చే భక్తుల సంఖ్య దృష్ట్యా పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, రోడ్డుకు ఇరు వైపులా పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. భక్తుల కోసం అవసరమైన మేర పందిర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు తాగునీటి ఇబ్బందులు కల్గకుండా ఎక్కడికక్కడ చలి వేంద్రాలను, చలువ పందిరిలు ఏర్పాటు చేయాలని అన్నారు. జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాలకు తరలిన ఎన్నికల సామగ్రి

**ఉదయం 7 గంటల నుండే పోలింగ్ ప్రారంభం**

**ప్రజాపక్షం/జనగామ :** మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్దమైంది. మరికొద్ది గంటల్లోనే పోలింగ్ ప్రారంభం కానుంది. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కోసం అధికారులు సర్వం సిద్ధం చేశారు. పోలింగ్ సామాగ్రి మంగళవారం మద్యాహ్నామే పోలింగ్ కేంద్రాలకు చేరింది. డ్రిస్టిభూషన్ సెంటర్ల నుండి సిబ్బంది సామాగ్రిని తీసుకొని వెళ్లారు. జనగామలో ఎకశీల బిఈడి కళాశాల నుండి, స్టేషేన్‌ఘనపూర్‌లో సాంఘీక సంక్షేమ రెసిడెన్సియల్ స్కూల్ నుండి ఎన్నికల సామాగ్రి పంపిణీ జరిగింది. జనగామ జిల్లా కలెక్టర్, స్టేషన్‌ఘనపూర్‌లో అదనపు కలెక్టర్ దగ్గర ఉండి పరిశీలించి పోలింగ్ సామాగ్రిని తనిఖీ చేసి తరలించారు. జనగామ మున్సిపాల్టీలో 30 వార్డులకు 60 పోలింగ్ స్టేషన్లు, 80 మంది పిఓలు, 80 మంది ఎపిఓలు, 240 మంది పోలింగ్ సిబ్బందిని నియమించారు. స్టేషన్‌ఘనపూర్‌లో 18 వార్డులకు 36 పోలింగ్ స్టేషన్లు, 44 మంది పిఓలు, 44 మంది ఎపిఓలు, 132 మంది పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్‌లో నియమించారు. వారంతా మంగళవారం ఉదయమే డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకొని పోలింగ్ సామాగ్రితో కేంద్రాలను చేరారు. జనగామ మున్సిపాల్టీలో 26 పోలింగ్ లొకేషన్లు, స్టేషన్‌ఘనపూర్‌లో 7 లొకేషన్లు ఏర్పాటు చేశారు. జనగామలో 44వేల 45 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 21వేల 358 మంది, స్త్రీలు 22వేల 678మంది ఇతరులు తొమ్మిది ఉన్నారు. స్టేషన్‌ఘనపూర్‌లో 18550 మంది ఓటర్లు ఉండగా తరువాయి 2లో..

## బాధ్యతగా పనిచేస్తే పరిశుభ్రంగా మేడారం జాతర



2

## సమ్మర్ యాక్షన్ ప్లాన్‌కు సిద్ధం

**సిద్దిపేట జిల్లా స్టోర్‌ను పరిశీలించిన**

**టిజిఎస్‌పిడిసిఎల్ చీఫ్ ఇంజనీర్ ప్రతిమా షోమే**



2

## ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**వరంగల్ పోలీస్ కమిషనర్**

**సన్ ప్రీత్ సింగ్**




2

## సమ్మర్ యాక్షన్ ప్లాన్‌కు సిద్ధం

**ప్రజాపక్షం/సిద్దిపేట :** వచ్చే వేసవికాలంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను సమర్ధవంతంగా ఎదుర్కోనేందుకు టిజిఎస్‌పిడిసిఎల్ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని ఆ సంస్థ చైర్మన్, సిఎండి ప్రతిమా షోమే తెలిపారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని టిజిఎస్‌పిడిసిఎల్ స్టోర్‌ను చీఫ్ ఇంజనీర్ ప్రతిమా షోమే పరిశీలించారు. ఈ సందర్భంగా సమ్మర్ యాక్షన్ ప్లాన్‌కు సిద్ధమైన అవసరమగు విద్యుత్ సామాగ్రి అందుబాటులో ఉందో లేదో పరిశీలించారు. కొత్త విద్యుత్ కనెక్షన్లు, వ్యవసాయ సేవల విడుదల, 11కెవి.33కెవి లైన్ పనులు, కొత్త 33/11 కెవి సబ్‌స్టేషన్‌కు పనులకు అవసరమైన ప్రధాన సామాగ్రి లభ్యతను సమీక్షించారు. కండక్టర్లు, డిటిఆర్‌లు, పవర్ ట్రాన్స్‌ఫార్మార్లు. బ్రేకర్లు, ఎబి స్విచ్‌లు. ఎసిబిలు. కేబుల్స్, తదితర కీలక సామాగ్రి సరిపడు నిల్వలో ఉన్నట్లు చీఫ్ ఇంజనీర్ నిర్ధారించారు. అదే విధంగా ఆపరేషన్ మెయింటెన్స్ పనులకు అవసరమగు సామాగ్రి, భద్రత పరికరాలు కూడ సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా సిఈ ప్రతిమా షోమే మాట్లాడుతూ వచ్చే వేసవి పీక్ లోడ్ సమయంలో అన్ని వర్గాల వినియోగదారుల నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు టిజిఎస్‌పిడిసిఎల్ పూర్తి స్థాయిలో ప్రణాళిక సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ చంద్రశేఖర్. డిఈ టెక్నికల్ కన్‌స్ట్రక్షన్ శ్రీనాథ్, డిఈ ఎంఆర్‌డి పండరి, ఎడిఈ స్టోర్స్ సంతోష్, ఎడిఈ కమర్షియల్ ముత్తయ్య, ఎఈ శ్రీకాంత్, ఎఈ ఇండోర్ స్టోర్స్ బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న జంగా రాఘవరెడ్డి దంపతులు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్దిగాంచిన భద్రకాళి దేవస్థానంలో మంగళవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర సహకార నూనెగింజలు, పెంపకందారుల సమాఖ్య చైర్‌పర్సన్ జంగా రాఘవరెడ్డి దంపతులు తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన జంగా రాఘవరెడ్డి దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. ముందుగా ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో అర్చకులు టక్కర్సు సత్యం అరవింద్, వంశీ ఆధ్వర్యంలో అర్చకులు, వేద పండితులు మహాదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు బహుకరించి ప్రసాదాలు అందజేశారు.



# పోలింగ్ కేంద్రాలకు తరలిన ఎన్నికల సామగ్రి

(మొదటిపేజీ తరువాయి)

అందులో పురుషులు 8913 మంది, స్త్రీలు 9వేల 636 మంది ఉన్నారు.

**పోలింగ్‌కు పక్కా ఏర్పాట్లు.. వంద శాతం ఓటింగ్‌కు కలెక్టర్ పిలుపు**

మున్సిపల్ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. 11న ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రారంభం కానుండగా వంద శాతం పోలింగ్ జరిగేలా చూడాలని ఓటర్లు, రాజకీయ పార్టీలకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఎన్నికల సామాగ్రిని పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయనున్నామన్నారు. పూర్తిగా వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ జరుగుతుందన్నారు. పోలింగ్‌తో పాటు కౌంటింగ్‌కు సైతం కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.

**డిస్ట్రిబూషన్ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్**

మంగళవారం జనగామలోని ఏకశిల బిఈడి కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబూషన్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ పరిశీలించారు. పోలింగ్ సిబ్బందితో మాట్లాడారు. బ్యాలెట్ పేపర్లు 20 శాతం అదనంగా తీసుకున్నారా.. ఇంక్ బాటిల్ ఇచ్చా, బాక్స్‌లు బాగున్నాయా అంటు పలువురిని అడిగారు. పోలింగ్ సందర్భంగా ఏజెంట్లతో సంతకాలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో పాటు మున్సిపల్ కమీషనర్ మహేష్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

**స్టేషన్‌ఘనపూర్ మున్సిపాల్టిని సందర్శించిన సిపి**

వరంగల్ పోలీస్ కమీషనర్ సన్‌ప్రీత్ సింగ్ మంగళవారం స్టేషన్‌ఘనపూర్ మున్సిపాల్టి పరిధిలోని డిస్ట్రిబూషన్ సెంటర్‌ను పరిశీలించారు. జనగామ జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి పోలింగ్ పార్టీలు బయలుదేరడం, తిరిగి స్వీకరించడం, అవసరమైన ఏర్పాట్లు, కౌంటర్లు, సామాగ్రి పంపిణీ, రిసెప్షన్ డెస్కులు, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, సిసిటివి పర్యవేక్షన, త్రాగునీరు వంటి అంశాలపై సమీక్షించారు. ఎన్నకల ప్రక్రియ సజావుగా జరగాలని సూచించారు.

# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. రేపు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జనగామ, ఘన్పూర్, వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట మున్సిపల్ ఎన్నికల బందోబస్తు నిర్వహణ కోసం 1100 పైగా పోలీసులను వినియోగించడం జరుగుతోందని ఇందులో ముగ్గురు డిసిపిలతో పాటు ఐదుగురు అదనపు డిసిపిలు4మంది, ఏసిపిలు 11మంది, ఇన్స్‌స్పెక్టర్లు 125 మంది, ఎస్.ఐలు 113 మంది, ఏ.ఎస్.ఐ,హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు 515, హోంగార్డ్స్ 226 మంది వీరితో పాటు డిస్ట్రిక్ట్ గార్డ్స్, బాంబ్ డిస్పోజబుల్ విభాగాలకు చెందిన సుమారు 168 సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని. ఎన్నిక వేళ అదనపు డిసిపి స్థాయి పర్యవేక్షణలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ నియమించడం జరిగిందని, ఎన్నికలు జరిగే ప్రతి మున్సిపల్ పరిధిలో ఒక ఏసిపి స్థాయి అధికారిని ఇంచార్జ్‌గా వుంటారని. రూటు మొబైల్స్ టీంలు, షాడో పార్టీలు, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక ఎస్ఐ/ఏఎస్ఐతో పాటు హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు, హోంగార్డులు విధులు నిర్వహిస్తారని, మొబైల్ పార్టీలు నిరంతరం పెట్రోలింగ్ పోలీస్ బృందాలు పెట్రోలింగ్ నిర్వహిస్తారని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ఎన్నిక వేళ ఎవరైన ఎన్నికలకు విఘాతం కలిగించే విధంగా ఎలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని. ఇలాంటి చర్యలకు ఎవరైన పాల్పడుతున్నట్లుగా సమచారం అందితే తక్షణమే పోలీసులకు సమచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# విద్యార్థులకు విజయోస్తు లేఖ అందజేసిన కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామ :** పదవి తరగతి విద్యార్థులు పక్కా యాక్షన్ ప్లాన్‌తో ప్రిపేర్ అయి మంచి మార్కులు సాధించాలనే ఉద్దేశ్యంతో ప్రేరణతో ప్రోత్సాహం లభిస్తుందని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అన్నారు. మంగళవారం ఎస్సీ, బిసి, మైనార్టీ ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే పదవ తరగత విద్యార్థిని, విద్యార్థులకు 2025–26 వార్షిక పరీక్షలపైన ప్రేరణ అవగాహన తరగతులను స్థానిక గీతాంజలి పాఠశాలలో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు లేఖలు అందజేశారు. విద్యార్థుల అభ్యసన, సామర్థ్యాలను సమీక్షించారు. అవగాహన తరగతులు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. తమ పిల్లలు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలనే తల్లిదండ్రుల కోరికని విద్యార్థులు నిజం చేసి దిశగా కష్టపడి చదవాలన్నారు. పదవ తరగతి విద్యార్థుల కేరిర్‌కు పునాది వంటిదని ఇందులో మంచి మార్కులను సాధిస్తే వార లక్ష్యాలకు తగ్గట్టుగా పైచదువులకు వెళ్లొచ్చు



న్నారు. ఏ రోజుకి ఆ రోజు విద్యార్థులు తమ సామర్థ్యాలను పెంపొందించుకోవాలన్నారు. విజయోస్తు 2.0 మెటీరియల్‌ని క్షుణంగా చదవాలని అన్ని సబ్జెక్ట్‌లలో ఎక్కువ మార్కులు వచ్చే విధంగా ఎలా చదవాలో తెలుసుకోవాలన్నారు. మాథ్స్, ఫిజికల్ సైన్స్, హిందీ గైడన్స్ అండ్ కౌన్సిలింగ్ తదితర సబ్జెక్ట్‌ల మీద విద్యార్థులకు టీచర్‌లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌డిఓ గౌసియా బేగంతో పాటు మైనార్టీ, సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్స్ ఎత్తివేయాలి

**ప్రజాపక్షం/ వరంగల్ :** కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ఎత్తివేయాలని, ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రికసమ్మెను జయప్రదం చేయాలని ఏఐసిటియు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి అన్నారు. వరంగల్ పట్టణంలోని ఎంజిఎం సెంటర్‌లో నాలుగు లేబర్ కోడ్స్ ఎత్తివేయాలని పాత కార్మిక చట్టాలను అమలుచేయాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ చేపట్టారు. ఈకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రవాణా రంగాన్ని కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయడం కోసం బిజెపి ప్రభుత్వం ప్రయత్నం కొనసాగుతుందన్నారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును వర్తింపజేయాలని తక్షణమే నాలుగు లేబర్ కోడ్స్ ఎత్తివేయాలని, మహాలక్ష్మి స్కీం ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు నెలకు రూ.4500లు పెన్షన్ సౌకర్యాలని, ప్రమాద బీమా సౌకర్యం రూ.10 లక్షలు కల్పించాలని, ఈఎస్ఐపిఎఫ్





సౌకర్యాలు కూడా రవాణా కార్మికులకు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసిటియు నాయకులు ఎండి మహబూబ్ పాషా, జిల్లా అధ్యక్షులు సుంచు జగదీశ్వర్, సం ఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాటికాయల రత్నం, జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె మదర్ మాలి, ప్రభాకర్, లతీఫ్, దస్తగిరి, వాహిద్, జానీ, సలాం, సదానందం, జాఫర్, నరేష్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతగా పనిచేస్తే పరిశుభ్రంగా మేడారం జాతర

**ప్రజాపక్షం/ములుగు :** ఆసియా ఖండంలోని అతి పెద్దదైన మేడారం జాతరకు తెలంగాణ ప్రభుత్వం వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఉండే విధంగా రూ.251 కోట్ల నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపట్టడం ప్రారంభం కాగానే దాదాపు రెండు నెలల నుండి ముందస్తు సమ్మక్క సారలమ్మను దర్శించుకునేందుకు అనేక రాష్ట్రాల నుండి భక్తులు వచ్చి సమ్మక్క సారలమ్మలను దర్శించుకుంటున్నారని వచ్చిన భక్తులకు ఎలాంటి దుర్వాసన రాకుండా చూడడమే మా బాధ్యత అని డిపిఓ వెంకయ్య అన్నారు. ఆయన మాట్లాడుతూ ఎక్కడా లేని విధంగా న్యూ మేడారం ప్రారంభించి దేశ నలుమూలల నుండి అనేక సంఖ్యలో భక్తులు వచ్చి అభివృద్ధిగా మారిన మేడారం జాతరను చూసి భక్తులు తిలకించారు. ఇంత మంచి కట్టడాలు ఎక్కడ చూడలేని విధంగా కట్టారని భక్తులు అన్నారు. ఈ మంచి కట్టడాలను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేయడం సంతోషకరమని భక్తులు అన్నారు. వచ్చిన భక్తులకు డిపిఓ ఆధ్వర్యంలో ఎక్కడ లేని చూసినా చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉండాలని ఉద్దేశంతో ఎనిమిది వందల మంది శానిటేషన్ సిబ్బందితో ఎక్కడ చూసినా మంచి వాతావరణం ఉండే విధంగా పనులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎలాంటి దుర్వాసన లేకుండా చూసే బాధ్యత మాపై ఉందన్నారు.

## చిరుత పులి సంచారం

### అటవీ అధికారుల పరిశీలన

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

### అటవీ శాఖ సెక్షన్ అధికారి రమేష్

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** అల్లాదుర్గం మండలంలో చిరుత పులి సంచరిస్తుందన్న విషయం వాస్తవమేనని శంకరంపేట్ ఫారెస్ట్ సెక్షన్ అధికారి రమేష్ కుమార్ అన్నారు.మంగళవారం అటవీ శాఖ అధికారులు చిరుత సంచరిస్తున్న ప్రదేశాలను పరిశీలించి, దాని పాద ముద్రలను గుర్తించారు. అనంతరం సమీప తాండా ప్రజలకు పలు సూచనలు చేస్తూ జాగ్రత్తలు పాటించాలన్నారు. గొల్లకుంట తండా సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలో ఆ చిరుత వెళ్లినట్లు వారు గ్రహించారు. గొర్ల కాపరులు, వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లే రైతులు, గ్రామస్తులు, అటువైపు వెళ్ళకూడదని ఆయన సూచించారు. మండలంలో చిరుత పులి సంచరిస్తున్న విషయం వాస్తవమేనని సమీప గ్రామ ప్రజలు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. మరోసారి చిరుత కనిపిస్తే అటవీ అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ మనస్విని, సర్పంచ్ మాన్యా నాయక్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## 12న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/వరంగల్ :** అమెరికాతో భారత ప్రభుత్వం కుదుర్చుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్లు సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. వరంగల్ పట్టణంలోని అబ్బనికుంట ఆధ్వర్యంలో మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఫిబ్రవరి 12వ తేదీన జరుగు దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమెరికా ట్రంపు ప్రభుత్వానికి లొంగిపోయి ఆ దేశ వ్యవసాయ ఉత్పత్తులపై ఎలాంటి సుంకాలు లేకుండా దిగుమతి చేసుకొనుటకు వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుందని, ఈ ఒప్పందం వల్ల ఆ దేశ ఉత్పత్తులైన మొక్కజొన్న, పత్తి, సోయాబీన్ తదితర పంటలు, పాల ఉత్పత్తులు భారతదేశంలోకి దిగుమతి అయితాయన్నారు. అమెరికా ప్రభుత్వం ఆ దేశ రైతాంగానికి వ్యవసాయ రంగానికి 50 శాతం సబ్సిడీ ఇస్తే భారత ప్రభుత్వం మూడు శాతం మాత్రమే సబ్సిడీ ఇస్తుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కేయం జిల్లా కన్వీనర్లు సోమిడి శ్రీనివాస్, రాచర్ల బాలరాజు, చిర్ర సూరి, వల్లందాస్ కుమార్, సుధమల్ల భాస్కర్, టియుసిఐ నాయకులు కొత్తపల్లి రవి, ఊరటి హంసల్ రెడ్డి, ముఖిడి పీరయ్య, బొజ్జం కర్ణాకర్, కిరణ్ పాల్గొన్నారు.

# కాకతీయుల కాలం నాటి సనాతన శివాలయం

గూడూరులో అపూర్వ శైవక్షేత్రం
వేడుకలు ఘనంగా నిర్వహిస్తాం
డాక్టర్ ఏపూరు రవీందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/గూడూరు :** కాకతీయ చక్రవర్తి కాలంలో నిర్మితమైన సనాతన శివాలయం గూడూరు గ్రామంలో ఉన్నదని ఆలయ చైర్మన్ ఏపూరు రవీందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ప్రజాపక్షంతో ఏపూరు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఆలయంలో కాకతీయుల కాలానికి చెందిన లోహ శిలాశాసనం ఉన్నట్లు వారు పేర్కొన్నారు. కాల క్రమేణా ఆలయ శిథిలావస్థకు చేరుకున్నప్పటికీ అప్పట్లో గణపతిదేవుని కాలంలో సరైన నిధులు ఆర్థిక వనరులు లేనందున ఆలయ అభివృద్ధి నిలిచిపోయిందని తెలిపారు.గ్రామస్తులు మిత్రులు సహకారంతో కొంత మేర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆలయాన్ని పునరుద్ధరించామని చెప్పారు. ప్రతి సంవత్సరం ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో దేదీప్యమానంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈఆలయం త్రికూటాలయంగా ప్రసిద్ధి చెందిందని, ఇందులో దాదాపు రెండు ప్రధాన ఆలయాలు ఉన్నాయని వివరించారు. మట్టిలో నిక్షిప్తమైన ఆలయ నిర్మాణాన్ని వెలికి తీసే సమయంలో రాళ్లు అక్కడికక్కడే తొలిగిపోయాయని స్థానిక వడ్డెరలతో పనులు సాధ్యం కాకపోవడంతో మహాబలిపురం నుంచి నిపుణులైన వడ్డెరలను పిలిపించి ఆలయానికి కప్పు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శివాలయానికి ఒక ప్రత్యేక విశేషం ఉందని చెప్పారు. సాధారణంగా దేశవ్యాప్తంగా ఉన్న శివాలయాల్లో నంది, శివలింగం మాత్రమే దర్శనమిస్తాయని అయితే గూడూరు గ్రామంలోని ఈ శివాలయంలో నంది, శివలింగంతో పాటు ఏకశిలా పార్వతీ పరమేశ్వరుల విగ్రహం ఉండటం అత్యంత అరుదైనదని తెలిపారు. పెద్ద పెద్ద శైవక్షేత్రాలైన శ్రీశైలం, వేయిస్తంభాల గుడి వంటి చోట్ల కూడా ఏకశిల స్వామి, పార్వతీ విగ్రహం లేదని పేర్కొన్నారు. ఒకప్పుడు శివరాత్రి, కార్తీక పౌర్ణమి రోజుల్లో మాత్రమే భక్తులు ఆలయానికి వచ్చి దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకునేవారని అన్నారు. ప్రస్తుతం దినదినం భక్తుల రద్దీ పెద్ద సంఖ్యలో పెరుగుతోందని తెలిపారు. భక్తులు మొక్కులు చెల్లించుకుని కోరిన కోరికలు నెరవేరుతున్నాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

ప్రతి సోమవారం శివాలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి దర్శనం చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. గ్రామస్తుల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఆలయం చుట్టూ కాంపౌండ్ వాల్, కల్యాణ మండపాన్ని సొంత ఖర్చుతో నిర్మించి 2017లో ఎండోమెంట్ పరిధిలోకి తీసుకువచ్చామని చెప్పారు. ఆలయంలో సేవలందిస్తున్న పూజార్లకు తమ కుటుంబం తరపున జీతభత్యాలు అందిస్తున్నామని తెలిపారు. కాశ్మీర్ నుంచి శైవ బ్రాహ్మణుడిని ఆహ్వానించడంతో దైవభక్తి మరింత పెరిగి భక్తుల రద్దీ గణనీయంగా పెరిగిందని ఏపూరు రవీందర్‌రెడ్డి తెలిపారు. భక్తులు భగవంతుని సేవ చేసుకునేలా అధిక సంఖ్యలో ఆలయానికి రావాలని మొక్కులు చెల్లించి కోరికలు తీర్చుకోవాలని ఆకాంక్షవ్యక్తం చేశారు. ఈ సంవత్సరం కూడా మహాశివరాత్రి వేడుకలు గ్రామస్తుల సహకారంతో ఘనంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 13.14.15. తేదీల్లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## దేశవ్యాప్త సమ్మెను జయ ప్రదం చేయండి

4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి
కార్మిక సంఘాలజెఎసి డిమాండ్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం కార్మిక జెఎసి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల జెఎసి పిలుపునిచ్చింది. మంగళవారం భూపాలపల్లి ప్రాంతంలోని అన్ని గనుల వద్ద గేట్ మీటింగ్‌లు నిర్వహించి కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జెఎసి కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, బొగ్గుతో పాటు ప్రభుత్వ రంగ సంస్థల్లో విదేశీ, స్వదేశీ పెట్టుబడులను రద్దు చేయాలన్నారు. తెలంగాణలోని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించి, పర్మినెంట్ కార్మికులతోనే బొగ్గు ఉత్పత్తి చేపట్టాలని తెలిపారు. ప్రతి నెల మెడికల్ బోర్డు నిర్వహించి డిపెండెంట్లకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. మారుపేర్లతో ఉద్యోగాలు ఇవ్వకుండా, పెండింగ్‌లో ఉన్న వారందరికీ తక్షణమే ఉద్యోగాలు ఇవ్వాలని, విధులకు హాజరుకాని కార్మికులను డిస్మిస్ చేసే చర్యలను ఉపసంహరించుకోవాలని, పేర్క్‌పై విధిస్తున్న ఆదాయపన్నును రద్దు చేయాలన్నారు. కార్మికుల సొంత ఇల్లు కలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల జెఎసి నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పింక్ బాల్ పోటీలకు ఎంపిక



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండలోని జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన సిఎం కప్ సెకండ్ ఎడిషన్ జిల్లాస్థాయి పింక్ బాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మాడ శ్రీరామ్ మంగళవారం రాష్ట్ర స్థాయి పింక్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు హనుమకొండ జిల్లా క్రీడల శాఖ యూత్ అధికారి అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు పట్టుదలతో ఎంపికైన మాడ శ్రీరామ్‌ను పలువురు అభినందించారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి జిల్లా పేరును నిలబెట్టాలని పలువురు శ్రీరామ్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో పింక్ బాల్ జిల్లా ఇన్‌చార్జ్ సోనీ, క్రీడల శాఖ అధికారులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

సోమ మల్లారెడ్డి



**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పి కొట్టాలని సిఐటియు ములుగు జిల్లా సహాయ కార్యదర్శి సోమ మల్లారెడ్డి పిలుపునిచ్చారు మంగళవారం పసర గ్రామంలోని సిఐటియు కార్యలయంలో గోడపత్రిక ఆవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమనికి మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 129 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను హరించారని ఆ యన ఆరోపించారు దీంతో కనీస వేతన చట్టం సామాజిక భద్రత సమ్మె చేసుకునే హక్కు సంఘం పెట్టే హక్కు లేకుండా పోతుందని అన్నారు ఉపాధి హామీ చట్టాన్ని నీరు కార్చి వ్యవసాయ కార్మికుల ఉపాధిని దెబ్బ తీస్తుందని విద్యుత్ సవరణ చట్టం ఉపసంహరించాలని రైతు వ్యతిరేక చట్టాలు దొడ్డిదారిన తీసుకరావడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు ఇది కార్మిక వర్గానికి భారత దేశ ప్రజలకి తీరని నష్టమని అన్నారు ఈ నెల 12న దేశవ్యాప్తంగా 25కోట్ల మంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొంటారని ఆయన తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని హితవు పలికారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గరుగు ఐలయ్య, మురళి, రాజు, కడారి నాగరాజు, ఊకే ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడిగా బోడ ఎల్లయ్య



**ప్రజాపక్షం/గూడూరు :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడుగా గూడూరు మండల కేంద్రానికి చెందిన బోడ ఎల్లయ్యను నియామిస్తూ ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న మాదిగ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిండెంట్ దళితరత్న కేదాసి మోహన్ మాదిగ మాట్లాడుతూ బోడ ఎల్లయ్య జిల్లా అధ్యక్షుడుగా మంగళవారం నుంచి అమల్లోకి వస్తుందని వెల్లడించారు. ఈసందర్భంగా కొత్తగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు బోడ ఎల్లయ్య తనకు పదవి రావడానికి సహకరించిన ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉద్యమ నేత కొండ ఎల్లయ్య మాదిగ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నమిండ్ల క్లైమేట్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు గంగారపు సుమన్ ములుగు జనగామ జిల్లా అధ్యక్షుడు బోడ రాములు, మేడ స్వామి, నాయకలు పోలిమేరి బాలస్వామి, బోడ సూరయ్య, చప్పట్ల రాము, బోడ రవి, తదితర నాయకులందరికి బోడ ఎల్లయ్య హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా బోడ ఎల్లయ్య మాట్లాడుతూ మాదిగల న్యాయమైన హక్కల సాధన రిజర్వేషన్ విభజన కోసం మాదిగల హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని అన్నారు

## లయన్స్‌క్లబ్‌కు అవార్డుల పంట




**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** జఫర్‌గడ్ లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 ఎఫ్, రీజియన్ వి, 2025–26 హన్మకొండ కెఎల్‌ఎన్ కన్వెన్షన్‌లో జరిగిన లయన్స్‌క్లబ్ జఫర్‌గడ్ మూడు విభాగాలలో మొదటి స్థానం సాధించడం జరిగిందని లయన్స్‌క్లబ్ అధ్యక్షులు మామిడాల పూర్ణచందర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా మండలంలో ఏర్పాటైన లయన్స్‌క్లబ్ మండలంలోని అనేక గ్రామ పంచాయితీలో కార్మికులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమంతోపాటు బీదలకు సైతం దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య, రీజియన్ చైర్‌పర్సన్ పొన్నాల సంయుక్త, రాంమోహన్, విస్తృత గవర్నర్ హరికిషన్ రెడ్డి, జెడ్‌సీ కరుణాకర్‌రెడ్డి, స్టేషన్‌ఘనపూర్ ప్రెసిడెంట్ కోతి వేణు, ట్రెజరర్ అశోక్, సెక్రటరీ యుగంధర్, ట్రెజర్ బాలరాజు, సభ్యులు కమల్, రమేష్, రాజు,వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



**ప్రజాపక్షం/ములుగు :** ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏటూరునాగారంలో అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. విద్యార్థులకు కెవైసి గురించి తగిన సమాచారం ఇస్తూ సైబర్ క్రైమ్స్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల వాకథాన్ నిర్వహించారు. ఇందులో జి జయప్రకాష్, లీడ్ బ్యాంక్ జిల్లా అధికారి, రేణుక, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బచ్చన్నపేటలో ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజల కంటి వెలగుల కోసం సామాజిక బాధ్యతతో వైద్య శిబిరాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని బచ్చన్నపేట గ్రామ సర్పంచ్ అల్వాల నర్సింగరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అతిథి గృహంలో ఎన్నారై కేర్ ఆసుపత్రి, గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామం నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరాగా, వైద్యులు వారికి అత్యాధునిక పరికరాలతో కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ పేదలకు ఖరీదైన వైద్యం చేరువ చేయడంలో ఎన్నారై కేర్ ఆసుపత్రి కృషిని కొనియాడారు. వైద్య సిబ్బందికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐ కేర్ ప్రతినిధి గణేష్, కాకతీయ మెడికల్ కళాశాల వైద్య బృందం, గ్రామ ఉప సర్పంచ్ బైరి రజిత వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు నల్లగోని బాలకిషన్ గౌడ్, బొడిగం వెంకట్‌రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

జంగిటి విద్యానాథ్



**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** జనగామలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి మరింత అభివృద్ధిని ఆకాంక్షించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు జంగిటి విద్యానాథ్ అన్నారు. మంగళవారం బచ్చన్నపేటలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తుందన్నారు. జనగామ మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు.

# మిషన్ భగీరథ నీరు లీకేజ్



ప్రజాపక్షం/రేగోడ్:మండల కేంద్రంలో మర్పల్లి గ్రామ శివారులో వ్యవసాయ భూమిలో రేగోడ్ పెద్ద శంకరంపేట వెళ్లే మిషన్ భగీరథ నీరు లీకేజ్ కావడంతో నీరు వృధాగా పోతున్నాయని గ్రామ ప్రజలు అన్నారు ఉన్నదాధికారులు స్పందించి మరమతులు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి తహసీల్దార్‌కు వినతి పత్రం..



ప్రజాపక్షం/మనోహరాబాద్:భూ బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తహసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన సర్పంచ్ రాజనర్సింహ, మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి పారిశ్రామికవాడ అభివృద్ధి కొరకు భూములను ఇచ్చిన రైతులకు తక్షణమే పరిహారం అందేలా కృషి చేయాలని ముప్పిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ రాజనర్సింహ నూతన పాలకవర్గ సభ్యులతో కలిసి మంగళవారం తహసిల్దార్ ఆంజనేయులును కలిసి భూ బాధితుల సమస్యలను వివరించి త్వరగా పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. దానికి తహసిల్దార్ స్థానికులంగా స్పందించారు. అనంతరం పాలకవర్గ సభ్యులంతా కలిసి తహసిల్దార్ ఆంజనేయులును శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు సాధు సత్యనారాయణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ ఆలయానికి సింగిల్ ఫేస్ బుడ్డి ఏర్పాటు



ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద కరెంటు సమస్య ఉందని విద్యుత్ ఏఈ గణేష్ దృష్టికి గౌడ సంఘ సభ్యులు తీసుకెళ్లడంతో వెంటనే ఆయన స్పందించి ఎల్లమ్మ ఆలయానికి 10 కెవి సింగల్ ఫేస్ బుడ్డిని కేటాయించారు. మంగళవారం నందిగామ లైన్మెన్ దేవుని రాజేష్ ఆధ్వర్యంలో సింగల్ ఫేస్ బుడ్డికి కరెంట్ సప్లై ను ప్రారంభించారు. ఆలయానికి నిరంతరం కరెంట్ సరఫరా ఉండేందుకు కృషి చేసిన విద్యుత్ ఏఈ గణేష్, కు గౌడ సంఘ సభ్యుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు బజార్ సిద్ధ గౌడ్, జేడీ చిన్న అంజాగౌడ్, జేడీ చంద్రకాంత్ గౌడ్, వీరగోని శ్రీనివాస్ గౌడ్, నవీన్ గౌడ్, బజార్ రంజిత్ గౌడ్, ప్రణయ్ గౌడ్, ఉన్నారు.

# గ్రామ పంచాయతీ పాలకవర్గానికి వినతి పత్రం అందజేత



ప్రజాపక్షం/నిజాంపేట:నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామములోని ఎస్.నెం.: 473er 2.00 విస్తీర్ణము పోచమ్మ లొల్ల నివాసస్థలము ఇప్పించాలని పలకవర్గానికి వినతి పత్రం అందజేయడం జరిగిందని వారు తెలిపారు. మేము అనగా పోఛమ్మలోళ్ళము నస్కల్ గ్రామంలో గత 5 0 సం లనుండి నివాసము ఉంటున్నాను. రేషన్‌కార్డ్స్, ఆధార్‌కార్డ్స్ కలిగి ఉన్నాము. అంతేగాక మాకు న స్కల్ గ్రామంలో 2.00 ఎకరముల evo S.NO: 473er 2.00 ఇళ్ల స్థలాల కోసం ఇచ్చియుండిరి. ప్రభుత్వము ఇ ళ్ళ స్థలాలు ఇట్టి భూమిని మేము అనుభవించి యుంటిమి జీవనోపాధి కొరకు బిక్షాటనకు వెళ్ళగా మన గాయస్తులైన కొందరు అన్యాకాంతను చేసి ఇట్ట భూమి వాళ్ళ స్వాధీనం చేసుకొని తీసుకున్నారు. వాళ్ళు సాగు చేయుచున్నారు. కావున ఇట్టి భూమి గురించి గతంలో జిల్లాకలెక్టరు వాజా వాణిలో మరియు ఆర్‌డిఓ కు ఎంఆర్ఓ కు ప్రభుత్వము చేపట్టిన భూ భారతిలో దరఖాస్తు చేసినాం. కావున మీ పాలక వర్గానికి కూడ మాయొక్క భూ సమను తెలుపుచున్నాము . కావున మాకు న్యాయము చేసి మా ఇళ్ళ స్థలాలను ఇప్పించాలని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం సర్పంచ్ అంజమ్మ లక్ష్మా గౌడ్ ఉప సర్పంచ్ దేవరాజు వార్డు సభ్యులు గ్రామస్తులు బాధితులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



ప్రజాపక్షం/బెజ్జంకి:ఆశా కార్యకర్తల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియూ నాయకులు తిప్పారపు శ్రీనివాస్ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని తోటపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆశా కార్యకర్తలతో కలిసి పిహెచ్‌సి వైద్యాధికారి కృష్ణతేజకు సమ్మె నోటీసును అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లు అనేక సమస్యలకు గురవుతున్నారని వారికి కనీసం వేతనం 26 వేలు చెల్లించాలని,పని గంటలను ఎనిమిది గంటలకు పరిమితం చేయాలని ,వేతనంతో కూడిన ప్రసూతి,మెడికల సెలవులు నిర్ణయించాలని,సీనియారిటీ ప్రాతిపదికన ఆశా వర్కర్లను ఏఎన్ఎమ్ పోస్టుల్లో పదోన్నతి కల్పించాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాల స్థానంలో 4 లేబర్ కోడ్‌లను అమల్లోకి తీసుకోస్తున్న నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 12న దేశ వ్యాప్త సమ్మెకు కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని సమ్మెకు రాష్ట్రంలోని ఆశా వర్కర్లు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటీయూ నాయకులు సంఘ ఎల్లయ్య,ఆశా వర్కర్లు కుంటరమ,కోహెడ కమలాదేవి,పులి తృతీయవర్ధ,లక్ష్మీ,శంకరమ్మ,హరిక తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా కృషి చేయాలి

ప్రజాపక్షం/ నర్సంపేట : ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరు చూడాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు శివకుమార్ నాయుడు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంధ్యారాణిలు అన్నారు. రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని మంగళవారం ఎన్నికల వ్యయ పరిశీలకులు శివకుమార్ నాయుడు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్ల ద్వారా నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి చేపట్టిన పంపిణీ ఏర్పాట్లు, కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించిన సన్నాహాలు, స్ట్రాంగ్ రూమ్ భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు పంపిణీ చేస్తున్న ఎన్నికల సామగ్రిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోలింగ్ సామగ్రి సకాలంలో, సురక్షితంగా సంబంధిత పోలింగ్ కేంద్రాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కౌంటింగ్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించిన పరిశీలకులు, లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద చేపట్టిన భద్రతా చర్యలను పరిశీలించి, బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సుల భద్రతకు సంబంధించి పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల వ్యయ నియంత్రణ, నియమ నిబంధనలు కచ్చితమైన అమలుపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లుచేసుకోవాలని తెలిపారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ ఉమారాణి, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా పరిశ్రమల అధికారి నర్సింహామూర్తి, మునిసిపల్ కమిషనర్ భాస్కర్, తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడి కుటుంబానికి

## ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే

ప్రజాపక్షం/తరిగొప్పుల: ఇటీవల విద్యుత్ షాక్‌తో మతిచెందిన బొంతగట్టు నాగారం బారాస గ్రామ శాఖ అధ్యక్షుడు ఇరుమళ్ల బాపురాజు కుటుంబానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి రూ.25వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా కూడా వారి వెన్నంటే ఉంటూ వారి కష్టసుఖాలలో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బారాస మండల అధ్యక్షులు పింగిలి జగన్మోహన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ కుర్ర మల్లయ్య, జిల్లా నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ కరుణాకర్, మాజీ సర్పంచ్ రాజయ్య, నాయకులు సుధాకర్, జుంలాల్ నాయక్, కుమార్, రవి, సంపత్, కృష్ణ, శ్రీనివాస్, పర్శరాములు, హరీష్, రజరీక, ముఖ్య నేతలు పాల్గొన్నారు.



# 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాపక్షం/పాలకుర్తి: ఈ నెల 12న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, కార్మిక హక్కుల్ని హరించే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల సోమన్న అన్నారు. అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సార్వత్రిక సమ్మె కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాడాలని, మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టం పేరు మార్చడమే గాకుండా పని దినాలు తగ్గించే కుట్రలో కేంద్ర ప్రభుత్వం ఉందని గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రను ప్రజలు, కార్మికులు ఐక్యంగా తిప్పికొట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో సోమయ్య, వెంకన్న కుమార్, సోమచంద్రు భాస్కర్, సమ్మన్న, ఫరీద్, రాజు, అశోక్, నాగన్న, ఎల్లయ్య, కృష్ణ, పెద్ద పురం, అబ్బాస్, కొమురయ్య, ఎల్లయ్య, అన్వర్, గుంషా, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు సర్వం సిద్ధం

## నేడు దుబ్బాక మున్సిపల్ పోలింగ్

ప్రజాపక్షం/దుబ్బాక: దుబ్బాక మున్సిపాలిటీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేశారు. బుధవారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. దుబ్బాక మున్సిపాలిటీలోని 20 వార్డులకు గాను 42 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మంగళవారం లచ్చపేట మోడల్ స్కూల్‌లో పోలింగ్ సామాగ్రిని ఎన్నికల సిబ్బందికి పంపిణీ చేశారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేశారు. రామాయంపేట:మున్సిపల్ ఎన్నికల కోసం అధికారులు సర్వం సిద్ధం చేశారు. మంగళవారం ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ జరుగనుంది. పట్టణంలో 12 వార్డులకు గాను 24 పోలింగ్ కేంద్రాలు, 150 మంది పోలింగ్ సిబ్బంది, 4జోన్లకు నలుగురు రూట్ అధికారులు, నలుగురు ప్రిసైడింగ్ అధికారులు,1డిఎస్‌పి, 2 సిఐలు, 5 ఎస్ఐలు, పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 13095 మంది ఓటర్లు న్నారు. పోలింగ్ కేంద్రాలకు 2వందల మీటర్ల వరకు 144 సెక్షన్ అమల్లో ఉందని పోలీసులు తెలిపారు. సోమవారం సాదరణ పరిశీలకులు రవికుమార్ పోలింగ్ సామాగ్రి పంపిణీ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పోలింగ్ స్టేషన్లకు సామాగ్రిని తరలించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు.

# కాంగ్రెస్ నాయకుడిపై బిఆర్ఎస్ నాయకుల దాడి



ప్రజాపక్షం/నర్సాపూర్:నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదో వార్డు చైతన్యపురి కాలనీలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సోమవారం అర్ధరాత్రి కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్యన ఘర్షణ నెలకొనగా,కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య మాట మాట పెరగడంతో వివాదానికి దారి తీసింది. అయితే కాంగ్రెస్ నాయకుడు నరహరి అనే వ్యక్తిపై కొందరు బిఆర్ఎస్ నాయకులు దాడి చేసి తనను గాయపరిచారని బాధితుడు నరహరి తెలిపాడు. ఈవిషయం తెలుసుకున్న 9 వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి పైడి శ్రీధర్ గుప్త, శివ్వంపేట మాజీ పీఏసీఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి ఇతర కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఉదయం బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు 9వ వార్డులో ఓడిపోతామన్న భయంతోనే 9వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకులపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. వెంటనే పోలీసులు కలగజేసుకొని కాంగ్రెస్ నాయకుడి పై దాడి చేసిన బిఆర్ఎస్ నాయకుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# స్వయం పరిపాలనతో విద్యార్థుల్లో నాయకత్వం



ప్రజాపక్షం/టేక్మాల్:శేరిపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.బాల్య మాట్లాడుతూ, విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా బాధ్యతలు చేపట్టడం ద్వారా భవిష్యత్తులో లక్ష్యాలను సాధించేందుకు పునాది పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కలెక్టర్‌గా ధరణి, డీఈవోగా శ్రీనాథ్, ఎంఈఓగా మధు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్‌గా దీక్షిత, పాఠశాల హెడ్‌మాస్టర్‌గా భాస్కర్ బాధ్యతలు నిర్వర్తించారు. అలాగే ఉపాధ్యాయుల పాత్రలను విద్యార్థులే స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజశేఖర్, నరేష్, మాలతి తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## మహబూబ్‌నగర్‌లో రైతు పొలంబడి



**ప్రజాపక్షం/రాయపర్తి:**మండలంలోని మహబూబ్‌నగర్ గ్రామంలో కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం హైదరాబాద్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ హోన్నప్పగౌడ ఆధ్వర్యంలో రైతు పొలంబడి కార్యక్రమం నిర్వహించి వచ్చిన రైతులకు లింగాకర్షక బుట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఉదయ్ శంకర్, శహోన్నప్ప గౌడ మాట్లాడుతూ వ్యవసాయంలో సమగ్ర సస్యరక్షణ పద్ధతులైన లోతు దుక్కులు, ఎర పంటలు, లింగకర్షక బుట్టల వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. మొక్కజొన్న పంటను ఆశించు పురుగులు తెగుళ్ల గురించి చెప్పి వాటిని ఎలా నివారించాలని అన్నారు. రైతులు తమ కోసం నిర్వహించబడే ఈ పొలంబడి కార్యక్రమాన్ని ఉపయోగించుకొని ఐసిఎం పద్ధతులు పాటించాలని సిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెండ్లి మహేందర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

**ప్రజాపక్షం/హనుమకొండ:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 7వ డివిజన్‌కు చెందిన పలువురు బీజేపీ నాయకులు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తోట పవన్ ఆధ్వర్యంలో సుమారు 30 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ అనేక ప్రజాప్రయోజన కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనుల కారణంగా నియోజవర్గం ముందుకు సాగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ప్రజల్లో లభిస్తున్న విశేష ఆదరణను చూసి తాము కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఎన్నికల్లో 7వ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరినవారిలో ఎల్బుల మల్లికార్జున్ ( మల్లి), గోపగోని సాయి గౌడ్, వై శ్రీనివాస్, పుల్యాల వంశీ, కుందూరు ప్రశాంత్, ఉదయ్ గౌడ్, సర్వర్, తరుణ్, రాకేష్, భాను తదితరులు పాల్గొన్నారు.



## జాతి ఐక్యతకు ప్రతీకగా గోర్ బంజారా సన్మాన కార్యక్రమం

**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండలం చెరువు ముందరి తండా గ్రామ పంచాయతీలో గోర్ బంజారా సమాజం భక్తి భావంతో నిర్వహించిన సన్మాన కార్యక్రమం ఆదర్శంగా నిలిచింది. గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ శ్రీను, చిన్న కోర్పోల్ గ్రామ సర్పంచ్ అనిల బద్రు, ఉప సర్పంచ్‌లతో పాటు వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లను గౌరవంగా సన్మానించారు. సీక్యాడి గోర్ బంజారా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం గోర్ బంజారా జాతి ఐక్యతకు చాటుతూ, సేవాలాల్ మహరాజ్ ఆశయాలను స్మరింపజేసింది. సమాజ నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని జాతి అభివృద్ధి, ఐక్యతపై గంభీర సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా గోర్ బంజారా ఐక్యంగా ముందుకు సాగాలని సిలుపునిచ్చారు.

## విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న హెచ్ఎం

**ప్రజాపక్షం/కాజీపేట :** ప్రధానోపాధ్యాయురాలు తీరుపై విద్యార్థులు ఆందోళన నిర్వహించిన ఘటన మంగళవారం జిల్లాలో చోటు చేసుకున్నది. విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ కొడుతున్నదని, వెంటనే ప్రధానోపాధ్యాయులను తొలగించాలని, హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాజీపేట మండలం మడికొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల ఇంటర్ విద్యార్థులు మంగళవారం రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.ఇప్పటికే గురుకుల బాలికల పాఠశాలలో 11 మందిని ప్రధానోపాధ్యాయురాలు కొట్టిందని వారు ఆరోపించారు. హెచ్ఎం పై చర్యలు తీసుకోవాలని, తమకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

## పాములపర్తి జన్మదినం సందర్భంగా అన్నదానం

**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:** ప్రముఖ ఆయుర్వేద వైద్యులు పాములపర్తి రామారావు జన్మదినం సందర్భంగా మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా వైద్యులుగా ఉచితంగా వేలాదిమందికి వెన్నుపూస, కీళ్ల సమస్యలకు వైద్యం అందిస్తున్న రామారావు ఆరోగ్యవంతంగా ఉండాలని కాంక్షిస్తూ ఆయన అనుయాయులు మెడికల్ నాగరాజు, శ్రీనివాస్, నష్కల్ నాగరాజు, ప్రకాష్, సందీప్ పాల్గొని గుడిసేవాసుల ప్రాంతాల్లో అన్నదానం చేశారు. పలువురు పుర ప్రముఖులు, అభిమానులు, వైద్యంకోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని పలు జిల్లాల నుండి వచ్చిన వారు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన కుటుంబసభ్యులు కూడా వేడుకగా జన్మదినాన్ని జరిపారు.

## శివతత్వం ఉట్టిపడేలా శివరాత్రి వేడుకలు..

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివతత్వం ఉట్టిపడేలా శివరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మహా శివరాత్రి 2026 ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం పోస్టర్‌ను వరంగల్‌లోని గాయత్రి గ్రాండ్ హోటల్‌లో ఇండస్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, ప్రముఖ యోగ సాధకులు జిల్లా ప్రభ చైతన్య, హిందువాహిని ఉమ్మడి జిల్లా నేతలు శ్రీరామ్ ఉదయ్, హిందువాహిని రాష్ట్ర సంపర్క్ ప్రముఖ్ సూర్య ప్రకాష్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాటాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా ఓరుగల్లు ఆధ్యాత్మికత, శివతత్వం, కళలు, సంస్కృతి ఉట్టిపడేలా శివరాత్రి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, ఇస్కాన్ స్వామీజీ రాధామనోహర్ దాస్ ప్రవచనం, పద్మశ్రీ కిన్నెర మొగిలయ్యకు కిన్నెర కళారూప ప్రదర్శన, ఆర్పి పట్నాయక్, నల్గొండ గద్దర్, కాసర్ల శ్యామ్‌ల స్వరాభిషేకం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. వివిధ రంగాల్లో విశేషమైన సేవలందిస్తున్న ప్రముఖులకు కాకతీయ పురస్కారాలు కూడా ప్రధానం చేయడం జరుగుతుంది. యోగా సాధకులు, జిల్లా ప్రభ చైతన్య మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో జెన్ జి యువత వ్యసనాల వైపు మల్లుతున్న తరుణంలో ఆధ్యాత్మికత వైపు, సంస్కృతికి, కళల వైపు ఇండస్ ఫౌండేషన్, ఏనుగుల రాకేష్ రెడ్డి మళ్లిస్తున్న తీరు ఎంతో గొప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో విహెచ్‌పి నేత శ్రీరామ్ ఉదయ్, సర్పంచ్‌లు నాగుర్ల కృష్ణమూర్తి, గడ్డం రఘు వంశీ, ఇండస్ ఫౌండేషన్ కార్యదర్శి పురుషోత్తం, కార్యక్రమ కన్వీనర్ కత్తుల అభిషేక్, కోఆర్డినేట్లు సుకాంత్, దీపక్, అభిషేక్, అఖిల్ రెడ్డి, అమీష్, బోడ విజయ్, చిర్ర సుమన్, గువ్వ రాజేష్, లక్ష్మణ్, సిన్నింటి విజయ్, గణేష్, రాజపోషాలు, రేవంత్, శివ, మనోజ్, దోమల నవీన్, ప్రవీణ్, అభిషేక్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఆరేపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/పాపన్నపేట:**మండల పరిధిలోని ఆరేపల్లి లో సర్పంచ్ రజిత రాజశేఖర్ సమక్షంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మెదక్ పట్టణానికి చెందిన జెమ్ కేర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలకు బి.పి, పరీక్షలు చేసి తగు మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలోజెమ్ కేర్ హాస్పిటల్ డాక్టర్లు, పంచాయితీ సెక్రెటరీ రమేష్, నాయకులు రాజశేఖర్, సలీం, విట్టలరావు, మాణిక్యారావ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అర్బన్‌పార్క్‌ను సందర్శించిన జపాన్ బృందం

**ప్రజాపక్షం/నర్సాపూర్:**నర్సాపూర్ పట్టణ సమీపంలో ఉన్న అర్బన్ పార్కును మంగళవారం జపాన్ దేశానికి చెందిన జేఐసిఏ మెంబర్స్ సిమోజి హిటోమి, అసిస్టెంట్ డైరెక్టర్ సిద్ధార్థ్ లు సందర్శించి నర్సాపూర్ అటవీ పునరుద్ధరణ కోసం జరిగిన వివిధ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాజన్న, సిరిసిల్ల సర్కిల్ సీఎం అర్పణ, మెదక్ డిఎఫ్ఓ జోజీ లు అటవీ శాఖ ద్వారా చేపట్టిన పనుల కోసం జపాన్ బృందానికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దివ్య, రేంజ్ ఆఫీసర్ సిద్ధిరాం సింగ్, సెక్షన్ ఆఫీసర్ సాయిరాం, బీట్ ఆఫీసర్ భూపాల్ రెడ్డిలు పాల్గొన్నారు.

## తప్పుడు కథనాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా..

### చర్లపల్లి సర్పంచ్ బండి రేణుక..

**ప్రజాపక్షం/నడికూడ:** నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలోని అంగన్వాడి మూడు, నాలుగువ సెంటర్ ల అంగన్వాడి టీచర్లు సిల్లలకు అంగన్వాడి సేవలు అందజేస్తున్నారా లేదా అని తనిఖీలలో భాగంగా గ్రామస్తుడైన బండి శంకర్ అను తన భర్త అంగన్వాడి సూపర్వైజర్ అంగన్వాడి టీచర్లు అంగన్వాడి సెంటర్ కు గ్రామస్తులతో పాటు సిలవగా తన భర్త వెళ్లి వారితో అంగన్వాడి సేవలు అంగన్వాడి టీచర్లు చేస్తున్నారా లేదా అని తన భర్తతో మాట్లాడడం జరిగిందని,అంతేకానీ సర్పంచ్ గా వెళ్లలేదని చర్లపల్లి సర్పంచ్ బండి రేణుక తెలిపారు.కాగా ఓ సిడిఎఫ్ (డిజిటల్ )పత్రిక తన భర్తపై అసత్య వార్తను ప్రచురించడం తీవ్రంగా ఖండిస్తున్నానని చర్లపల్లి గ్రామ సర్పంచ్ బండి రేణుక తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ లో గ్రామస్తులతో ఏం మాట్లాడారో తెలుసుకొని రాయాలని, తప్పుడు వార్తలు ప్రచురించవద్దని హెచ్చరిస్తున్నానని,చర్లపల్లి గ్రామాభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తున్నానని తెలిపారు. ఇలా అభివృద్ధి చేస్తుంటే మాపై అసత్య వార్తలు రాయడం సిగ్గుచేటని, అసత్య కథనాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని, గ్రామ సేవకు, గ్రామ అభివృద్ధికి తనకు పూర్తి స్వేచ్ఛ ఉందని తెలిపారు.ఏదైనా వార్త ఉంటే తెలుసుకొని రాసి ప్రజల మన్ననలు పొందాలి కానీ ఫీ..అనిసించుకోవద్దని సతికి బదులు పతి పెత్తనమని రాయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని ఈ సందర్భంగా తెలిపారు.

## దేశాయి బ్రదర్స్ లిమిటెడ్ యజమాని నితిన్ బాయ్‌కి అశ్రునివాళి

**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల కేంద్రంలో దేశాయ్ బ్రదర్స్ లిమిటెడ్ యజమాని నితిన్ బాయ్ దేశాయి ఈనెల 8 న మరణించినందున నిజాంపేట దేశాయ్ మేనేజర్ భరత్ భాయ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం ఆయన ఆత్మ శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ కర్ణాటక మహారాష్ట్ర పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో దేశాయ్ బ్రదర్స్ లిమిటెడ్ బీడీ కంపెనీ ద్వారా లక్షలాది మందికి ఉపాధి కల్పించిన దేశాయి కంపెనీ యాజమాని నితిన్ బాయ్ మరణించినందున వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశాయి బ్రదర్స్ లిమిటెడ్ గుజరాతి స్టాఫ్, దారులు, బీడీ ప్యాకర్స్, చేకర్లు తదితరులు పాల్గొన్నారు.



## బిసి మహాసేన ఆధ్వర్యంలో పూలే దంపతులకు నివాళులు

**ప్రజాపక్షం/కేయూక్యాంపస్:** హైదరాబాద్, తెల్లాపూర్ లో మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహంపై జరిగిన దాడిని ఖండిస్తూ, కేయూ దూరవిద్య కేంద్రంలోని పూలే దంపతుల విగ్రహాలని నీటితో కడిగి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, పూలే విగ్రహాన్ని ధ్వంసానికి పాల్పడ్డ దుర్మార్గులను ప్రభుత్వం వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి చర్యలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తాడిశెట్టి క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి మహాసేన రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి కుమార్, ప్రొఫెసర్ సంఘాని మల్లేశ్వర్, బిసి ఉద్యమ నాయకుడు చాపర్తి కుమార్ గాడ్గే, తాడిశెట్టి రాజేశ్వరరావు బిసి మహాసేన నాయకులు జూకంటి రవీందర్, నలుబాల రవికుమార్, నారాయణగిరి రాజు, బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ బుసిగొండ ఓంకార్, తెలంగాణ జిల్లాల పూలే యువజన నాయకులు తాడిశెట్టి కార్తీక్ అనిశెట్టి సాయి తేజ, ప్రభాకర్, బ్రహ్మచారి , గౌతమ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:** నేడు జరగనున్న పురపాలక ఎ న్నికలలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రముఖ సామాజికవేత్త నిర్మల శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశా రు. ఓటు అనేది ప్రజాస్వామ్యానికి బలమైన ఆయుధమని, ప్రతి ఓటరు దాని ప్రాముఖ్యతను గుర్తించి బాధ్యతతో ఓటు వేయాలని ఆయన పేర్కొన్నారు. ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిడిలకు లొంగకుండా, నగర అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజాసేవకు నిబద్ధత కలిగిన అభ్యర్థినే ఎన్నుకోవాలని సూచించారు.పురపాలక ఎన్నికలు నగర భవిష్యత్తును నిర్ణయించే కీలకమైనవని, రోడ్లు, పారిశుధ్యం, తాగునీరు, విద్య, ఆరోగ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధి ఓటర్ల చేతుల్లోనే ఉందని ఆయన అన్నారు. ప్రతి ఓటు విలువైనదని, ఓటు వేయకపోతే ప్రజాస్వామ్యానికి నష్టం కలుగుతుందని తెలిపారు. అందరూ తమ కుటుంబ సభ్యులు, పరిచయులను కూడా ఓటు వేయాలని ప్రోత్సహించాలని కోరారు.

# మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాలకు కలెక్టర్‌కు ఆహ్వానం



**ప్రజాపక్షం/పాలకుర్తి:** శ్రీసోమేశ్వర లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో ఈనెల 14 నుండి 18 వరకు జరిగే మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాలకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌కి ఆహ్వాన పత్రికను ఆలయ ఈవో లక్ష్మి ప్రసన్న, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న మంగళవారం కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అలాగే జేసి పింకేష్‌కుమార్, జెడ్పీ సీఈవో మాధురీ షా కు ఆహ్వాన పత్రికను కూడా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దేవగిరి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# గూడూరులో భూక్య మురళి నాయక్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షురాలు భూక్య ఉమా మురళినాయక్ జన్మదినాన్ని పురస్కరించుకుని గూడూరు గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో గూడూరు సర్పంచ్ సునీత కోమ్మాలునాయక్ పార్టీ నాయకలు చిట్టె వెంకన్న బీరం శ్రీపాల్‌రెడ్డి రసూల్ రాములు రమేష్ జోగయ్య వెంకన్న సంపత్ యాకయ్య రాజేందర్ తదితరలు పాల్గోన్నారు.

# రోడ్డు గుంతలను బాగు చేయించిన సర్పంచ్

**ప్రజాపక్షం/నర్సాపూర్:**నర్సాపూర్ మండల పరిధిలోని నాగులపల్లి కి వెళ్లే బీటి రోడ్డు గుంతల మయంగా మారి ప్రయాణికులు ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నారన్న విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ సుమతి శివకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం రోడ్డుపై ఏర్పడిన గుంతలను మొరంతో పూడ్చి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించారు. ఇందుకు గ్రామ ప్రజలు, ప్రయాణికులు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు

**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల పరిధిలోని కాసింపూర్ తాండ గ్రామంలో గ్రామ సర్పంచ్ లౌద్య రామచందర్ నాయక్, గ్రామానికి ఆయన తన సొంత ఖర్చులతో సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సీసీ కెమెరాలు ఉన్నట్లయితే దొంగతనాలు జరగకుండా ఉండేందుకు ఎంతో తోడ్పడుతాయని అన్నారు. గ్రామంలోని ప్రజలు కూడా గ్రామ అభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, వార్డు సభ్యురాలు ధరావత్ జ్యోతి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్,గ్రామస్తులు గణేష్, బాల్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరగాలి

## చెక్ లిస్ట్ ప్రకారం అన్ని చూసుకోండి

## కలెక్టర్, ఎన్నికల అధికారి రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/మెదక్ :** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం మెదక్ జిల్లా కేంద్రంలోని వెస్లీ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం సందర్శించారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావు లేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా చెక్‌లిస్ట్ ఆదారంగా తీసుకోవాలని కలెక్టర్ సుచించారు. సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు సామాగ్రి భ్యాలెట్ పెపర్లు తరిలించే సమయంలో సాయుధ పోలిసు బలగాలతో బందోబస్తు ఉండలన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు. స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ హాళ్ళను సైతం పరిశీలించిన కలెక్టర్, సీసీ టీవీలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లెకుండా జాగ్రత్తలు తిసుకోవాలన్నారు. సకాలంలో ఓట్ల లెక్కింపు పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగులకు ర్యాంపులు, వీల్ చైర్లు అందుబాటులో ఉండాలన్నారు. ప్రశాంతంగా సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. అనవసర తప్పిదాలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి, ఎంఆర్ఓ లక్ష్మ ణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

# ఓటు వేసే ముందు ఆలోచించండి

**ప్రజాపక్షం/నర్సాపూర్:**మెదక్ రామయంపేట్ తూప్రాను నర్సాపూర్ మున్సిపల్ ప్రజలకు ప్రజలారా ఒక్కసారి ఆలోచించండి కాంగ్రెస్ పార్టీ మోసాలు 78 సంవత్సరాల నుండి మనల్ని మోసం చేస్తానే ఉంది మనం మోసపోతూనే ఉన్నాం. మనకు 2023 సంవత్సరం ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడిగా ఉండి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తారని కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ వాళ్లు ప్రకటించుకున్నారు. తెలంగాణ ప్రజలం మనం నమ్మి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించుకున్నాం కానీ 42 ఇవ్వలేదు అధికారం చాలా ఇస్తూ మనలను గొర్రెల్లాగా వాడుకుంటున్నారు ఇప్పటికైనా ఆలోచిద్దాం మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయంగాబొంద పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది ఇదే మాదిరిగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో 42 శాతం డిక్లేర్ చేసి ఎన్నికలకు వెళ్తామన్నారు మోసం చేసినారు. మున్సిపల్ ఎలక్షన్ వచ్చినాయి ఇప్పుడు మోసం చేశారు కాంగ్రెస్‌కు ఓటు వేద్దామా ఆలోచన చేయండి కాంగ్రెస్ ను రాజకీయంగా సమాధి చేస్తేనే మన రిజర్వేషన్లు అమలు అయితాయి అందుకే ఇప్పుడు కాంగ్రెస్ని సమాధి చేస్తేనే వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు మన రిజర్వేషన్లు దక్కుతాయని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

# గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని కేంద్రం రద్దుచేసే కుట్ర



**ప్రజాపక్షం/శివ్వంపేట :** కేంద్రప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పేరు మార్పిడితో పాటు చట్టాన్ని పథకంగా ప్రవేశ పెట్టి ఏకంగా రద్దు చేసే కుట్ర కేంద్రప్రభుత్వం చేస్తుందని సీఐటీయూ జిల్లా ఉపాద్యాక్షులు ఏ.మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని శబాష్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని భాగ్యనగర్ కాపర్ కంపెనీ కార్మికులకు సమ్మె కరపత్రాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కార్మిక వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలను ఉపసంహరించుకునేలా కార్మికవర్గం ప్రతిఘటనకు అందరం పూనుకోవాలని లేబర్ కోడ్స్ రద్దయ్యే వరకు ఐక్యంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని, దేశవ్యాప్త సమ్మెతో కేంద్రప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా చేద్దామని ఆయన విజ్ఞప్తి చేశారు. దేశంలోని పేదలకు ఉపాది కల్పించేలా తెచ్చిన గ్రామీణ ఉపాది చట్టాన్ని సైతం పేరు మార్పిడితో పాటు పూర్తిగా చట్టాన్ని పథకంగా ప్రవేశ పెట్టి ఏకంగా రద్దు చేసే కుట్ర కేంధ్రప్రభుత్వం చేస్తుందని ఆయన మండిపడ్డారు. 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, ప్రజలందరు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# సమ్మె విరమించి ఉత్పత్తికి సహకరించాలి

## మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ



**ప్రజాపక్షం / మందమర్రి :**కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12న తలపెట్టిన ఒకరోజు సమ్మెకు సంబంధించి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ యూనియన్ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జీఎం కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వివిధ డిమాండ్లతో దేశవ్యాప్తంగా తలపెట్టిన సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొనాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. సమ్మె డిమాండ్లలోని అంశాలు సింగరేణి కార్మికులకు ప్రత్యక్షంగా సంబంధించినవి కావని, అలాగే యాజమాన్యం పరిధిలో పరిష్కరించగల అంశాలు కూడా కావని స్పష్టం చేశారు. సంస్థకు సంబంధించిన సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉన్నందున కార్మికులు సమ్మెలో పాల్గొనాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. సమ్మె వల్ల బొగ్గు ఉత్పత్తి, సంస్థ పనితీరు దెబ్బతిని చివరకు కార్మికులకే నష్టంగా మారుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో యూనియన్ నాయకులు సమ్మెలో పాల్గొనకుండా బొగ్గు ఉత్పత్తికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎస్ఓ టు జిఎం జివిల్ ప్రసాద్, ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, డిజిఎం అశోక్, ఐఎన్‌టియుసి బ్రాంచ్ సెక్రటరీ దేవి భూమయ్య, సిఐటియు డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి రాజేందర్, ఐఎఫ్టియు ప్రెసిడెంట్ జాఫర్, హెచ్ఎంఎస్ నాయకులు సుదర్శన్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సందీప్ పాల్గొన్నారు.

# బ్యాంకు లావాదేవీలపై అవగాహన కార్యక్రమం

**ప్రజాపక్షం/చందుర్తి :** ఆర్‌బిఐ ఫైనాన్సియల్ లిటరసీ వీక్ 2026లో భాగంగా మండలం లోని మల్యాల గ్రామం లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజిఎం సురేష్ ఆధ్వర్యం లో మంగళవారం గ్రామ ప్రజలకు సురక్షిత బ్యాంకు లావాదేవీలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కేవైసీ అప్‌డేషన్ , మ్యూల్ అకౌంట్ల నివార ణ ,సైబర్ మోసలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మల్యాల బ్రాంచ్ మేనేజర్ తిరుపతి,ఎంపిడిఓ రాధ ,గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ నరేష్ , వార్డు సభ్యులు. కార్యదర్శి నరేందర్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**ప్రజాపక్షం/శివ్వంపేట:** పేద విద్యార్థుల సౌలభ్యం కోసం జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ అందిస్తున్న సేవ కార్యక్రమాలు అభినందనీయమని మండల విద్యాధికారి బుచ్యానాయక్ అన్నారు. మండలంలోని పెద్దగొట్టిముక్ల, చిన్నగొట్టిముక్ల, గోమారం జడ్పీ ఉన్నత పాఠశాల శివ్వంపేట కేజీబీవీ పాఠశాలలో పదో తరగతి చదువుతన్న విద్యార్థులు వార్షిక పరిక్షలలో అత్యధిక మార్కులు సాధించడానికి ఉపయోగపడే స్టడి మెటీరియల్‌ను ఎంఈఓ బుచ్యానాయక్, జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, రక్ష ఏఎస్ఓ చరణ్ కుమార్ చేతులమీదుగా మంగళవారం విద్యార్థులకు అందజేశారు. వారు మాట్లాడుతూ పది ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించి మండలానికి, పాఠశాలలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రక్ష ఏఎస్ఓ చరణ్‌కుమార్, వాలంటర్ పోచాలు, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు

**ప్రజాపక్షం/కొల్చారం:**సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్ల కొరకు రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్వేతా కుమారి తెలిపారు.మండలంలోని రైతులకు తెలియజేయునది ఏమనగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద మండలానికికల్టివేటర్స్5రోటవేటర్5పవర్ టిల్లర్2 పనిముట్లకు రైతులు దరఖాస్తు చేసుకోవాలి కోరారు. ఎస్సీ, ఎస్టీ, సన్న కారు రైతులకు కి 50 శాతం సబ్సిడీ మిగతా వారికి 40 సబ్సిడీ పై ఇవ్వడం జరుగుతుందని కావలసిన రైతులు కింద తెలుపబడిన పత్రాలను సబ్మిట్ చేయగలరని వెల్లడించారు. 1. అప్లికేషన్ ఫామ్, 2. పట్టా పాస్ బుక్ , 3. ఆధార్ కార్డు, 4. ట్రాక్టర్ ఆర్ సి (అగ్రికల్చర్ పర్పస్), 5. ఆధార్ కార్డు, 6. పాస్ ఫోటో
7. డిడి మరిన్ని వివరాలకు మీ క్లస్టర్ ఏఈఓ నుగాని మండల అగ్రికల్చర్ కార్యాలయంలో గాని సంప్రదించగలరు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** కార్మిక హక్కులని హరించే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జఫర్‌గడ్ మండల కన్వీనర్ గుండబోయిన రాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మండలంలోని రైస్‌మిల్లర్లకు సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సమ్మెలో అన్ని వర్గాల కార్మిక సంఘాలు, వాటి అనుబంధ యూనియన్లు, కార్మికులు భాగస్వామ్యమై సమ్మెను విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ టౌన్ కన్వీనర్ సుధాకర్, రైతు సంఘం మండల కార్యదర్శి యాకయ్య, సీఐటీయూ నాయకులు రామచంద్ర, సోమయ్య, రవీందర్, నరసింగం, చిరంజీవి, శ్రీను, బిక్షపతి, సోమశేఖర్, నాగరాజు, వెంకటేష్, అనిల్, హలీం, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జునస్వామి ఆశీస్సులతో అందరు బాగుండాలి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మల్లికార్జునస్వామి ఆశీస్సులతో నియోజకవర్గం ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని చెన్నాపూర్ గ్రామంలో గత మూడు రోజులుగా యాదవసంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మల్లన్నజాతరలో మంగళవారం చెన్నాపూర్ సర్పంచ్ ఆకుల కొమురయ్య(ఎన్టీఆర్)తో కలసి స్వామివారికి రేణుక ఎల్లమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు ఆలయ నిర్వహకులు ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు రమణాగౌడ్, జడ్పీ మాజీ కోఆప్షన్ మన్సూర్, ఉపసర్పంచ్ శ్రీలతశ్రీనివాస్, వాకిటి హనుమంత్‌రెడ్డి, జిన్నారం మహిపాల్‌రెడ్డి, బోళ్ల భారతిభిక్షపతి, శ్రీనివాస్‌రెడ్డి, రామచంద్రంగౌడ్, సతీష్‌యాదవ్, గొల్ల చంద్రకళశ్రీశైలం, ప్రభాకర్‌రెడ్డి, బోళ్ల ఆంజనేయులు, యాదగిరి, సర్పంచ్‌లు రాజిపేట వెంకటేశ్వర్, తేజశ్విని, రాంచందర్, అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.